News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :167 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 4, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం

- మాది రైతు పక్షపాత ప్రభుత్వం
- అందుకే వరుణదేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు
- కేసీఆర్ ధరణి తో రైతులు పదేళ్లు గోస పడ్డారు
- సాగు భూముల పరిష్కారానికి ఆదర్శంగా మేము త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- పాలేరు రిజర్వాయర్ నుంచి పాతకాల్వకు, భక్త రామదాసు ప్రాజెక్టు నుంచి ఆయా మండలాలకు సాగు జలాలు విడుదల చేసిన శీనన్న

అప్పుడంతా భారమే..

గత బీఆర్ఎస్ పాలనలో రూ. 7లక్షల 16 వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16, 17 గంటలు కష్టపడుతూ.. ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి: ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలో మొక్క నాటాక.. మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక.. దేవతల దీవెనలు కూడా దక్కి..మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ ఎస్ పీ అధికారులను ఆదేశించారు.

రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్షమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే రూ.31 వేల కోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వం మరొకటి లేదని తెలిపారు.

దళిత బంధు దారి మళ్లితే ఊరుకోం

- తీసుకున్నోళ్లంతా వ్యాపారం చేయాల్సిందే
- ఆవులు, బర్రెలు ఏమైనయ్.. ఎక్కడ అమ్ముకుండ్రు
- స్పెషల్ ఆఫీసర్ల వద్ద సమాచారం లేకుంటే ఎలా?
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం

దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకాని లో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగిం చాలన్నారు. దుర్వినియోగంలో లబ్ధిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు

వివరాలు 2లో..

అమరావతిలో వెయ్యి పడకల ఆస్పత్రి

వైద్య కళాశాల, ఏఐ యూనివర్సిటీ, ఇండస్ట్రియల్ రీసెర్చ్ పార్క్

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రతిపాదన

200 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి

సీఎం చంద్రబాబును కలిసిన సంస్థ ఛైర్మన్

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :రాజధాని అమరావతిలో వైద్య కళాశాల, వెయ్యి పడకల ఆస్పత్రితోపాటు, కృత్రిమ మేధ (ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రఖ్యాత ఎస్ఆర్ఎం గ్రూప్ ముందుకొచ్చింది. ఆ సంస్థ 2017లో అమరావతిలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రభుత్వం కనీసం రోడ్లు కూడా వేయకపోవడంతో తీవ్ర అవస్థలుపడ్డ వర్సిటీ ఇప్పుడు ప్రభుత్వం మారడంతో అమరావతిలో కార్యకలాపాల్ని విస్తరించాలని యోచిస్తోంది.

చెత్తకుప్పలో దస్త్రాలు

- నిమిషాల వ్యవధిలోనే మాయం
- గుంటూరులో ప్రభుత్వ కార్యాలయాల నడుమ ఘటన
- సమగ్ర విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు

సీకే న్యూస్ హైదరాబాద్ : గుంటూరు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో దస్త్రాల కట్ట ఒకటి చెత్తకుప్పలో పడటం, నిమిషాల వ్యవధిలోనే మాయం కావడం చర్చనీయాంశమైంది. కృష్ణా జిల్లాలో ఆబ్కారీ దస్త్రాల కాల్చివేత, మదనపల్లె సబ్‌కలెక్టరు కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాల దహనం వంటి ఘటనల నేపథ్యంలో తాజా ఉదంతం కలకలం రేపుతోంది.

వివరాలు 2లో..

మీర్ - అలం చెరువులో హైదరాబాద్ ఐ

- లండన్ తరహాలో కేబుల్ బ్రిడ్జి
- బెంగళూరు హైవే నుంచి పీవీ ఎక్స్ ప్రెస్ హైవే కు లింక్
- ఈ నెలాఖరులోపు పనులు స్టార్ట్
- పాత నగరం సిగలో కొత్త నగ!

వివరాలు 2లో..



శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు శ్రీశైలం విచ్చేశారు. భువనేశ్వరి శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు, శ్రీశైలం ఆలయ ఈవో పెద్దిరాజు, అధికారులు, ఆలయ అర్చకస్వాములు నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాజీ సీజేఐ ఎన్వీ రమణను కలిసిన మంద కృష్ణ మాదిగ

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఓకే చెప్పిన సుప్రీంకోర్టు
- మాదిగల్లో హర్షం
- నాడు ఎస్సీ వర్గీకరణ కేసుకు సుప్రీంకోర్టులో విచారణకు అనుమతించిన ఎన్వీ రమణ
- ఎన్వీ రమణను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంద కృష్ణ

వివరాలు 2లో..

తెలంగాణలో 8 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు

- ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా శ్రీదేవి బదిలీ
- వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలు
- అర్ అండ్ బీ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు

వివరాలు 2లో..

దళిత బంధు దారి మళ్లితే ఊరుకోం

గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్ధిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

ఆగస్టు నెలాఖరు లోపు ఇందిరమ్మ ఇండ్లు

ప్రతి సెగ్మెంట్ కు 3,500 చొప్పున నిర్మిస్తం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భూపాలపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతం: పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు

ఐటీ ఇండస్ట్రీస్ కూడా తీసుకొస్తం: పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఆగస్టు 2024 నెలాఖరు లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఇవాళ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ వద్ద 50 కోట్లతో 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ నకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనున్నట్టు చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వెనుకబడిన భూపాలపల్లి ప్రాంతానికి ఇండస్ట్రియల్ పార్కు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రతి సెగ్మెంట్ లో మినీ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. వ్యవసాయం, సంక్షేమం రెండు కళ్లలా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రైతూ రుణమాఫీ, రైతు భరోసా ,పంటకు ఇన్పు రెన్స్,విత్తనాలకు సబ్సిడీ ఇచ్చామని చెప్పారు. ఈ ఇండస్ట్రియల్ పార్కు లో 200 పరిశ్రమలను ఏర్పాటుకు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా మంది ఐటీ పరిశ్రమలను కూడా తీసుకు రావాలని కోరుతున్నారని చెప్పారు. ఐటీ ఇండస్ట్రీస్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను ఇబ్బందుల పాలు చేసిందని అన్నారు. తాము భూమాత ద్వారా సమస్యలను పరిష్కరించబోతున్నామని చెప్పారు. కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అధ్యక్షత వహించగా.. వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో వెయ్యి పడకల ఆస్పత్రి

- మొదటి పేజీ తరువాయి

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వ్యవస్థాపక ఛైర్మన్, ఛాన్స్‌లర్ టి.ఆర్.పరివేందర్, అధ్యక్షుడు సత్యనారాయణన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ నారాయణరావు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రాజధానిలో విస్తరణ ప్రణాళికల గురించి వివరించారు. గతంలో తమకు ఇస్తామని చెప్పిన 100 ఎకరాలతో పాటు, అదనంగా మరో 100 ఎకరాలు కేటాయించాలని కోరారు. 100 ఎకరాల్లో వెయ్యి పడకల ఆస్పత్రి, మెడికల్, డెంటల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని.. మరో 100 ఎకరాల్లో ఏఐ యూనివర్సిటీ, స్కిల్ అకాడమీ, ఇండస్ట్రియల్ రీసెర్చ్ పార్కు అభివృద్ధి చేస్తామని ప్రతిపాదించారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు వారికి చెప్పినట్టు తెలిసింది. అమరావతిలోని నీరుకొండ వద్ద ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి గత తెదేపా ప్రభుత్వం 200 ఎకరాలు కేటాయించింది. దానిలో 100 ఎకరాలు అప్పగించింది. నిబంధనల మేరకు దాన్ని అభివృద్ధి చేస్తే.. మిగతా 100 ఎకరాలు ఇస్తామని చెప్పింది. 2019లో ప్రభుత్వం మారడం, అమరావతిపై కక్షగట్టిన జగన్ నిర్మాణ పనుల్ని నిలిపివేయడం, ఎస్ఆర్ఎంకి మిగతా 100 ఎకరాలు ఇచ్చేందుకు నిరాకరించడంతో యూనివర్సిటీ యాజమాన్యం 100 ఎకరాలకే కార్యకలాపాల్ని పరిమితం చేసుకుంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో గతంలో ఇస్తామని చెప్పిన దానితో పాటు, అదనంగా మరో 100 ఎకరాలు ఇవ్వాలని కోరుతోంది.

మొదట ఆస్పత్రి, తర్వాత వైద్య కళాశాల

ఎస్ఆర్ఎంకు ప్రభుత్వం ఇప్పుడు స్థలం కేటాయించినా వైద్య కళాశాల ఏర్పాటుకు కనీసం ఐదేళ్లు పడుతుందని సమాచారం. మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం మొదట ఆస్పత్రిని ఏర్పాటు చేసి, రెండేళ్లపాటు నిర్వహించాకే వైద్య కళాశాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకునే అర్హత లభిస్తుంది. ప్రభుత్వం స్థలం ఇస్తే మొదట ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించే యోచనలో ఎస్ఆర్ఎం యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతుండటంతో, ప్రత్యేకంగా ఏఐ కోర్సులకు సంబంధించి యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఎస్ఆర్ఎం ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య గణన చేస్తున్నందున.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాజధానిలో స్కిల్ అకాడమీ ఏర్పాటు చేస్తామని, 12 వేల మందికి శిక్షణ ఇచ్చేలా దాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొంది.

ఎన్టీయూ తరహాలో ఇండస్ట్రియల్ రీసెర్చ్‌పార్క్

దేశంలో చెన్నై ఐఐటీలో మాత్రమే ఇండస్ట్రియల్ రీసెర్చ్ పార్క్ ఉందని, అమరావతిలో అలాంటిది ఏర్పాటు చేస్తామని ఎస్ఆర్ఎం యాజమాన్యం ప్రతిపాదించింది. సింగపూర్‌లోని ప్రఖ్యాత నన్‌యాన్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్టీయూ) తరహాలో దాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించింది. మూడేళ్లలో 50 పరిశ్రమల్ని తీసుకొచ్చి, రీసెర్చ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపింది.

అమరావతి ఎస్ఆర్ఎంలో 12 వేల మంది విద్యార్థులు

అమరావతిలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 2017 జులైలో తరగతులు ప్రారంభించింది. ఈ విద్యా సంవత్సరంలో చేరినవారితో కలిపి ఇక్కడ సుమారు 12 వేల మంది విద్యార్థులున్నారు. ఆ సంస్థ అక్కడ ఇప్పటికే 25 లక్షల చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టింది. మరో 30 లక్షల చ.అ. నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇంజినీరింగ్‌తో పాటు మేనేజ్‌మెంట్, ఇతర కోర్సులు యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి.

తెలంగాణలో 8 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు

తెలంగాణలో ఎనిమిది మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టి.కె.శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలను అప్పగించారు. విపత్తుల నిర్వహణ విభాగం సంయుక్త కార్యదర్శి హరీశ్‌కు రవాణా, ఆర్ అండ్ బీ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. పురపాలనక శాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంకను, హాకా ఎండీగా చంద్రశేఖర్ రెడ్డిని, మార్క్‌ఫెడ్ ఎండీగా శ్రీనివాస్ రెడ్డిని, రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌ను బదిలీ చేశారు.

మీర్ - అలం చెరువులో హైదరాబాద్ ఐ

పాతనగరం సిగలో మరో నగ ఒదిగిపోనుంది. నవాబులు నిర్మించిన మీరాలం చెరువుకు మహర్దశ పట్టనుంది. ఈ చెరువులో లండన్ ఐ తరహాలో హైదరాబాద్ ఐ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. రెండున్నర కిలోమీటర్ల మేర.. సస్పెన్షన్ బ్రిడ్జ్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ సస్పెన్షన్ బ్రిడ్జిని పీవీ ఎక్స్ ప్రెస్ హైవేకు లింక్ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులు ఈ నెలాఖరు నాటికి ప్రారంభమవుతాయని తెలుస్తోంది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిన్న అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. దుర్గం చెరువు మాదిరిగానే మీర్ అలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మించాలని గత ప్రభుత్వానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి చేశారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు.

పాతనగరం అభివృద్ధిపై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా దవాఖానను గోషామహల్ లో నిర్మించినున్నటు ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా మెట్రో సేవలను పాతనగరానికి విస్తరించనున్నట్టు తెలుపడంతోపాటు బడ్జెట్ లో కేటాయింపులు కూడా చేశారు. పాతనగరానికి కొత్త సొబగులు అద్దేందుకు ప్రత్యేకమైన కార్యచరణతో సర్కారు ముందుకు సాగుతోంది.

ఇదే తరుణంలో పర్యాటకులను ఆకర్షించేందుకు అమెరికాలోని న్యూయార్క్ లో ఉన్న టైమ్ స్క్వేర్ తరహాలో హైదరాబాద్ లోనూ టీ%-%స్క్వేర్ నిర్మించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రాయ దుర్గం, హైటెక్ సిటీ ప్రాంతాల్లో టీ-స్క్వేర్ నిర్మాణం కోసం టెండర్లు ఆహ్వానించింది. ఇదే సమయంలో మీర్ అలం చెరువులో లండన్ తరహా హైదరాబాద్ ఐ నిర్మించేందుకు సిద్ధమవటం విశేషం. మీర్ అలం చెరువు సమీపంలో నెహ్రూ జూలాజికల్ కూడా ఉండటంతో పర్యాటకులు విశేషంగా వచ్చే అవకాశం ఉంది.

నవాబులు నిర్మించిన చెరువు

మీర్ అలం చెరువును నిజాం కాలంలో నిర్మించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ (జంట జలాశయాలు)కు ముందు హైదరాబాద్ నగరానికి మీర్ అలం చెరువు నీరే ఆధారం. ఈ నీరే నగర వాసుల దాహార్తి తీర్చేది. హైదరాబాద్ రాష్ట్ర మూడో నిజాం హయాంలో ఈ చెరువు నిర్మించారు. అప్పటి రాష్ట్ర ప్రధాన మంత్రి మీర్ ఆలం బహదూర్ పేరు మీద ఈ చెరువు నిర్మాణం జరిగింది. మీర్ ఆలం 20 జూలై 1804న ట్యాంక్‌కు పునాది వేయగా... 8 జూన్ 1806న చెరువు నిర్మాణం పూర్తయింది. దీనిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనుండటం వల్ల పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

చెత్తకుప్పలో దస్త్రాలు

- మొదటి పేజీ తరువాయి

గుంటూరు నగరంలోని అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ వెనుక తహసీల్దారు కార్యాలయం బ్రాడీపేటవైపు ఉన్న ప్రధాన గేటు పక్కన, సెబ్ కార్యాలయం ముందు ఉన్న చెత్తకుప్ప వద్ద వివిధ ఫైళ్లతో కట్ట ఒకటి ఉన్నట్టు శనివారం ఉదయం నుంచి సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో చక్కర్లు కొట్టింది. పశ్చిమ తహసీల్దారు ఫణీంద్రబాబు వెంటనే అక్కడికెళ్లి పరిశీలించగా.. అది కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే దస్త్రాల కట్ట పెట్టి వీడియో తీసినట్టు భావించారు. ఎవరో అక్కడ పెట్టారని, నిమిషాల వ్యవధిలోనే మరో ఇద్దరు వచ్చి తీసుకెళ్లినట్టు వీడియోలో కనబడుతోంది. ఆ మనుషులెవరన్నది స్పష్టత లేదు. రెవెన్యూ, సెబ్, పోలీస్‌స్టేషన్ వంటి కీలక విభాగాలున్నచోట ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రస్థాయి అధికారులు కూడా స్పందించి ఏం జరిగిందో సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ ఉదంతంపై తహసీల్దారు ఫణీంద్రబాబు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది ఎవరి పనో విచారణలో తేలుస్తామని సీఐ తెలిపారు.

మీరు బూతులు తిట్టినా... నిలదీస్తాం, ప్రశ్నిస్తూనే ఉంటాం

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీకి వచ్చి రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని ఎండగడుతామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టేది లేదని, తమను తిట్టినా ప్రశ్నిస్తుంటామనీ, నిలదీస్తామనీ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తన అరెస్టుకు సంబంధించిన ఫొటోను కేటీఆర్ షేర్ చేశారు.

సోమాలియాలో ఉగ్రదాడి... 32 మంది మృతి

:ఆఫ్రికా ఖండంలోని అత్యంత పేద, కల్లోలభరిత దేశాల్లో ఒకటైన సోమాలియాలో ఉగ్రవాదులు పంజా విసిరారు. ఓ హోటల్ పై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 32 మంది మరణించారు. మరో 63 మందికి గాయాలయ్యాయి. ఈ ఉగ్రదాడికి తామే బాధ్యులమంటూ అల్ ఖైదా అనుబంధ సంస్థ అల్ షబాబ్ ప్రకటించింది. సోమాలియా రాజధాని మొగదిషు నగరంలోని లిడో బీచ్ కు సమీపంలో ఉన్న ఈ హోటల్ పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు వంటినిండా పేలుడు పదార్థాలు అమర్చుకుని తనను తాను పేల్చుకున్నాడు. భద్రతా బలగాలు స్పందించి కాల్పులు జరగడంతో నలుగురు సాయుధ ఉగ్రవాదులు మరణించారు. మరో ఉగ్రవాదిని సజీవంగా పట్టుకున్నారు.

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా నరేంద్ర మోదీ

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని కైర్ స్టార్మర్ 45 శాతం, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ 20 శాతం ఓట్లు మాత్రమే సాధించారు.

టాప్ 10 వీరే...

1. భారత ప్రధాని – నరేంద్ర మోదీ (69 శాతం ఓట్లు)
2. మెక్సికో అధ్యక్షుడు – ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ (63 శాతం)
3. అర్జెంటీనా అధ్యక్షుడు – జేవియర్ మిలీ (60 శాతం)
4. స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సిలర్ – వియోలా అమ్హెర్డ్ (52 శాతం)
5. ఐర్లాండ్ ప్రధాని – సైమన్ హారిస్ (47 శాతం)
6. యూకే ప్రధాని – కైర్ స్టార్మర్ (45 శాతం)
7. పోలాండ్ ప్రధాని – డోనాల్డ్ టస్క్ (45 శాతం)
8. ఆస్ట్రేలియా ప్రధాని – ఆంథోనీ అల్బనీస్ (42 శాతం)
9. స్పెయిన్ ప్రధాని – పెడ్రో శాంచెజ్ (40 శాతం)
10. ఇటలీ ప్రధాని – జార్జియా మెలోని (40 శాతం)

ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లడానికి ఆ ముఖ్యమంత్రికి అనుమతి నిరాకరణ

ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లడానికి పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. ఇంత తక్కువ సమయంలో భద్రతను కల్పించలేమని కేంద్రం స్పష్టం చేసింది. భగవంత్ మాన్‌కు ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు రాజకీయ అనుమతులను కేంద్రం నిరాకరించిందని శనివారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.

భగవంత్ మాన్ భారత హాకీ టీమ్‌కు మద్దతుగా ఆగస్ట్ 3 నుంచి 9 వరకు ప్యారిస్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. వారం రోజుల పాటు ప్యారిస్ పర్యటనకు తనకు, తన భార్యకు పంజాబ్ సీఎం అనుమతి కోరారు. అయితే జెడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్న సీఎంకు ఇంత తక్కువ సమయంలో అంతర్జాతీయస్థాయి భద్రతను కల్పించడం సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేశారు.

ముఖ్యమంత్రులు సహా సీనియర్ నేతలు విదేశాలకు వెళ్లాలంటే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ అవసరం. ప్యారిస్ ఒలింపిక్‌లో భారత హాకీ బృందం ఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించింది. భగవంత్ మాన్ భారత హాకీ జట్టును అభినందించారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-2 తేడాతో 1972 తర్వాత మొదటిసారి ఆ జట్టును ఓడించింది.

మాజీ సీజేఐ ఎన్వీ రమణను కలిసిన మంద కృష్ణ మాదిగ

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నేడు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను కలిశారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్న సమయంలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ వ్యవహారం విచారణకు వచ్చింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించిన జస్టిస్ ఎన్వీ రమణ, ఆ కేసును ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేశారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణ అంశంపై పలు దఫాలు విచారణ జరిగింది. ఎన్వీ రమణ అప్పట్లోనే పదవీవిరమణ చేయగా... కొన్ని రోజుల కిందటే సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చంటూ చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో... ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో విచారణకు అనుమతించినందుకు నేడు మంద కృష్ణ జస్టిస్ ఎన్వీ రమణను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టులో తమకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ స్పందిస్తూ, ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని అభినందించారు.

ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03, భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ని భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ధనకొండ ప్రసన్న, ఆర్ జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కురిసేటి శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆదివాసి పోరాట యోధుడు సున్నం రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కులు రక్షించుకోవాలి.

- ఆదివాసి సంఘాల ఐక్యవేదిక (జె ఏ సీ), భద్రాచలం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03,ఆదివాసి పోరాట యోధుడు,ఆదివాసి ముద్దుబిడ్డ, భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని ఉన్న వారి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక(జె ఏ సీ)నాయకులు. ఈ సందర్భంగా ఆదివాసి సీనియర్ నాయకులు పూనెం వీరభద్రం మాట్లాడుతూ సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్నటు వంటి అన్యాయాలు, అక్రమాల పై అధికారుల పై మిలిటెంట్ పోరాటాలు చేశారని, భద్రాచలం మాజీ శాసన సభ్యులు ముర్ల యర్రయ్య రెడ్డి మరియు కుంజా బొజ్జి వారసత్వాన్ని కొనసాగించే విధంగా తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు, ఆదివాసుల కోసం పోరాడారని గుర్తు చేశారు. అదే విధంగా తునికాకు బోనస్ మరియు అధిక ధర చెల్లించాలని, పోలవరం నిర్వాసితుల తరపున పోరాటాలు చేసి, నిర్వాసితులను సంఘటితం పరచడం కోసం వేల కిలోమీటర్లు నడిచి పాదయాత్ర చేసిన ఘనత రాజయ్యకి అని అన్నారు. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న ఆదివాసి ప్రజానికాని కి అండగా వారి హక్కుల రక్షణ కోసం మరియు అమలు కోసం ప్రజా పోరాటాలు చేస్తూనే , అసెంబ్లీలో సైతం గలం వినిపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు. వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి ఆదివాసి యువత ఆదివాసుల ఆదివాసుల ఉనికి మరియు అస్తిత్వం కోసం పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి(బి ఎస్) అధ్యక్షులు పూనెం కృష్ణదొర, ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ అడ్వకేట్ పాయం రవివర్మ, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, నాయకపోడు సేవా సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు జగ్గాపుల్లయ్య, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు కుంజా శ్రీను, ఆదివాసి యువ నాయకులు ఇరప శ్రీను మరియు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు రామ్మోహన్ రావు కు భద్రాచలం డాక్టర్ల అభినందనలు.

- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03, ఈనెల 21 నుండి 25 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావు 74 సంవత్సరాల వయస్సులో 4 బంగారు పథకాలను సాధించడం జరిగింది . రామ్మోహన్ రావు గతంలో కూడా మరో 6 బంగారు పథకాలు జాతీయ స్థాయిలో సాధించారు. ఈ పథకాలు సాధించిన గాలి రామ్మోహన్రావును భద్రాచలం డాక్టర్స్, జీవన్ హాస్పటల్ కు చెందిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ హాస్పిటల్ కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ, మరియు నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజి (సుధా జ్యువెలర్స్ అధినేత), గుగులోతు శోభన్ నాయక్ (ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్) మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, 74 సంవత్సరాల వయసులో బీపీ మరియు షుగర్ ఒంటి రోగాలతో హాస్పిటల్స్ కు వచ్చి మెడిసిన్స్ వాడే వయసులో, గాలి రామ్మోహన్రావు ఆ వయసు వారందరికీ కూడా ఒక రోల్ మోడల్ గా ఉండటమే కాకుండా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు, భద్రాచలా నికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి, క్రీడా పరంగా జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.డాక్టర్ గురుతేజ, ఏముకుల వైద్య నిపుణులు మాట్లాడుతూ, 74 ఏళ్ల వయస్సులో నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు అని వచ్చే పేషెంట్ లు కనపడతారు తప్పితే, ఇలా జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ఏ కాకుండా, ఎలాంటి అనారోగ్యం లేకుండా వున్నా గాలి రామ్మోహన్ రావుని అందరూ ఆదర్శంగా తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవటమే కాకుండా, ఎదో ఒక క్రీడలో నైపుణ్యం సంపాదించి తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు.

విప్లవమే లక్ష్యంగా....! పోరాటమే మార్గంగా...! ఎర్రజెండా బాటలో పయనించిన రాజయ్య...

- మన్యం అభివృద్ధి కోసం రాజయ్య పోరాటాలు అమరం....
- సిపిఐఎం అఖిలభారత నాయకులు సాయిబాబు.
- నిస్వార్థ ప్రజా ప్రతినిధి సున్నం రాజయ్య.
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.
- భద్రాచలం అభివృద్ధి రాజయ్య గణతే....!
- మచ్చ వెంకటేశ్వర్లు.
- ఘనంగా సున్నం రాజయ్య 4 వ వర్ధంతి సభ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03,విప్లవమే లక్ష్యంగా పోరాటమే మార్గంగా చివరి క్షణం వరకు ప్రజా సంక్షేమం కోసమే నిలబడిన విప్లవ వీరుడు సున్నం రాజయ్య అని సిపిఐఎం అఖిల భారత నాయకులు ఎం సాయిబాబా స్పష్టం చేశారు. స్థానిక చందర్రావు భవనంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన మాజీ శాసనసభ్యులు సున్నం రాజయ్య నాలుగో వర్ధంతి సభకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయిబాబు మాట్లాడుతూ పిన్న వయసులోనే ఎర్రజెండా పట్టిన రాజయ్య కడవరకు జెండాని వీడలేదని నరహంతకు నక్సలైట్లు ప్రాణాలను తీస్తామని బెదిరించిన బూర్జవ రాజకీయ నాయకులు కోట్ల రూపాయలు పదవులను ఆశ చూపిన నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు ఎర్ర జెండాను మోసిన కమ్యూనిస్టు యోధుడు సున్నం రాజయ్య అని అన్నారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదం ఇప్పుడు అన్యం పుణ్యం ఎరగని ఆదివాసుల ఇలాకైన మన్యంలో కూడా విస్తరిస్తుందని మతోన్మాద విష సర్పాలు ఏజెన్సీలో విస్తరించకుండా పోరాటమే రాజయ్యకి ఇచ్చే నివ్వాలని సాయిబాబు స్పష్టం చేశారు.

నిస్వార్థ రాజకీయ నాయకుడు సున్నం రాజయ్య

సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

సర్పంచి నుండి ఎమ్మెల్యే దాకా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన సున్నం రాజయ్య ఏనాడు తన వ్యక్తిగత స్వార్థం కోసం ఆలోచించలేదని తన జీవితం మొత్తం భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం సైకిల్ యాత్రలు చేసిన పోలవరం ముంపు నుండి భద్రాచలం నియోజకవర్గం కాపాడాలని సుదీర్ఘ దూరం పాదయాత్ర చేసిన నియోజవర్గాని ముక్కలుగా విభజించవద్దని ఆమరణ నిరాహార దీక్ష చేసిన అది ఒక్క సున్నం రాజయ్యకే సాధ్యమని కనకయ్య అభిప్రాయపడ్డారు. కరోనాకాలంలో తన ప్రాణాలకి ప్రమాదం తెలిసిన ప్రజాసేవకే ప్రాధాన్యతీస్తూ కరోనా కాటు కి బలి అయ్యారని కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గెలుపోటములు కమ్యూనిస్టు పార్టీకి సహజమేనని ఓట్లు వచ్చినా రాకపోయినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే సున్నం రాజకీ మనం ఇచ్చే నిజమైన నివాళి అని రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కనకయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రాజయ్య కృషితోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి

మచ్చ వెంకటేశ్వర్లు సిపిఐఎం నియోజకవర్గ కన్వీనర్

9 మండలాలతో కూడిన అతిపెద్ద నియోజకవర్గం లో ఉన్న భద్రాచలం సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత సున్నం రాజయ్యకే దక్కుతుందని సిపిఐ ఎం భద్రాచలం నియోజకవర్గం అన్నారు. సున్నం రాజయ్య 15 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెక్ డ్యాములతో పాటు ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్లు విద్యుత్తు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గుర్తు చేశారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుండి కాపాడేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద అనేకసార్లు ప్రస్తావించి పట్టణానికి కరకట్టను సాధించిన ఘనత సున్నం రాజకీయ దక్కుతుందని భద్రాచలంలో 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయించి భద్రాచల నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్యం అందరికీ అందరూ ఉండేలా కృషి చేశారని స్పష్టం చేశారు. జూలై ఆగస్టు నెలలో వచ్చే వరదల సందర్భంలో బాధితులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ నిర్వాసితుల పక్షాన నిలబడ్డ సున్నం రాజయ్య లేని లోటు గత ఐదు సంవత్సరాల కాలంలో వరదల సందర్భంగా స్పష్టంగా కనబడుతుందని మచ్చ అన్నారు. కరోనాకాలం లో రాజకీయ నాయకులందరూ తమ వ్యక్తిగత ప్రాణాలను కాపాడుకునే పనిలో ఉంటే రాజయ్య మాత్రం ప్రాణాలను తెగించి ప్రజాసేవ చేస్తూ కరోనాతో మృతి చెంది ఈ ప్రాంత ప్రజల మదిలో అమరజీవిగా నిలిచారని అటువంటి మహనీయుడు బాటలో పయనించడం నేటితరం యువత పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లోని రాజయ్య స్తూపం వద్ద నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిఎస్ శంకర్రావు ప్రసంగించగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి చుక్కా మాధవరావు యు జ్యోతి జీవనజ్యోతి లక్ష్మీకాంత్ భూపేందర్ నాగరాజు కుంజా శ్రీనివాస్ కొరడా శ్రీనివాస్ ఎం వి ప్రసాద్ రావు ఎం వి ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

భద్రాచలం మాజీ ఎంఎల్ఏ సున్నం రాజయ్యకి సిపిఎం మండల కమిటీ తరపున ఘన నివాళి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03,ఏజెన్సీ అభివృద్ధి ప్రదాత సున్నం రాజయ్య కృషి ఎంతో ఉపయోగపడిందని మూడు పర్యాయాలు భద్రాచలం శాసనసభ్యునిగా ఉండి ఏజెన్సీ అభివృద్ధికి యన లేని కృషి చేశారని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల నాయకులు కారం నరేష్ అన్నారు. బిఎస్ రామయ్య భవన్లో జరిగిన సభలో మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల కొరకు పాటుపడే వ్యక్తిత్వ గల వ్యక్తి సున్నం రాజయ్య ని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక గ్రామాలకు రహదారులు విద్యా వైద్యం మెరుగు పడ్డానికి అసెంబ్లీ లో గళం ఎత్తి సమస్యను పరిష్కరించే వరకు వెంటపడి సాధించుకునే మనస్తత్వం రాజయ్య దని ప్రజలకు ఏ సమస్య అయినా పరిష్కరించే దిశలో ముందడుగు ఉండేవాడని తునికాకు బోనస్సు తునికాకు రేట్లు పెంచాలని పోరాటం సాగించాడని పోలవరం ప్రాజెక్టు నిర్వహి మిల్టెంట్ పోరాటం నిర్వహించి నాడని పాద యాత్రల ద్వారా ప్రజలకు పక్షాన పోరాటం నిర్వహించిన వ్యక్తిని ఉద్యమ కాలంలో ఎన్నో అరెస్టులు పోరాటాలు నిర్వహించి నాడని రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన పనులు చేసి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క తాటి నాగమణి దొడ్డి హరి నాగ వర్మ షారోను వరలక్ష్మి మొగళ్లపల్లి మాజీ సర్పంచ్ కురుసం సత్తిబాబు పెద్దారపు శీను తదితరులు పాల్గొన్నారు.

నంబూరి సాయి సిద్ధాం పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం....

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 03 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో శని వారం రోజున నంబూరి సాయి సిద్ధార్థ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సాయి సిద్ధార్థ మాట్లాడుతూ..నిరుపేద కుటుంబాలకు ఒక పూట భోజనం పెట్టాలని ఆలోచన రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్తమిత్రులు తేరాల శంకర్ నర్రా రమేష్ సంగు కిరణ్ డాక్టర్ అంకం శ్రీనివాస్ రఘు అభిషేక్ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

కనిపించని భూమి సర్వేర్

- కేశంపేట మండలంలోనీ ఎమ్మార్వో ఆఫీస్ లో భూమీ సర్వేర్ ఉన్నారా
- సర్వేర్ కనిపించక ఇబ్బంది పడుతున్న ప్రజలు
- తొందరగా సమస్య పరిష్కరించకుంటే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తాం
- భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి

సి కే న్యూస్ :ఆగస్టు 3:షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండల పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేస్తూ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేర్ ఉన్నార అనీ ప్రశ్నించడం జరిగింది ఇక్కడ ఎవరికీ అందుబాటులో ఉండడం లేదు, ఫోన్ చేసిన సమాధానం రావడం లేదు వర్షా కాలంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు సర్వే కోసం అభ్యర్థన చేసినప్పటికీ సర్వే నిర్వహించకపోవడం, అదేవిధంగా సబ్సిడీల కోసం నక్క కావలసి ఉంది అది కూడా అందకపోవడం రైతులకు రావాల్సిన సబ్సిడీలు కోల్పోతున్నారని సరియైన సర్వేయర్ ని మండలానికి రప్పించాలని రైతులకు న్యాయం జరిగేల చూడాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేస్తూ తెలిపారు.ఇప్పటికైనా స్పందించకపోతే రైతులతో కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లాల్సి వస్తుందని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మహేష్,పారేశ్, శ్రీను,రాములు

ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ పదవి బాధ్యతలు స్వీకరించిన పూజారి వెంకటేశ్వర్లు గౌడ్

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 03:ఆలేరు ప్రభుత్వ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో,నూతన ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు చేపట్టిన పూజారి వెంకటేశ్వర్లు గౌడ్ ని శనివారం రోజున ఆలేరు గోప(గౌడ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు గౌడ్,గౌరవ అధ్యక్షులు గాజుల రామచంద్రయ్య గౌడ్ మరియు దూడల చంద్రమౌళి గౌడ్ సంయుక్తంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల సంఖ్య పెంచుతూ,ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని ఇందుకు తల్లిదండ్రుల, సామాజిక సంస్థల సహకారం మరియు ప్రజల సహకారం తీసుకోవాలని కోరారు.అదేవిధంగా తెలంగాణలోనే ఆలేరు విద్యార్థుల్ని అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జూకంటి వెంకటేష్ మరియు రాములు (లెక్చరర్)

పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదని, వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండల దళిత బంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో అర్హులైన లబ్దిదారులందరికి దళిత బంధు పథక లబ్ది మంజూరు అయినట్లు తెలిపారు. దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో, ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించి, వాటన్నిటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తామని ఆయన అన్నారు. డెయిరీ,
మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్ చేయించింది, చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని ఆయన అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? విచారించాలన్నారు.
జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపెట్టాలన్నారు.
దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలని, దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించుకుంటున్నారు అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడంగాని, వెరొక్కరికి ధారాదత్తం చేయడానికి వీల్లేదని అన్నారు. దళిత బంధు పథకం లబ్దిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్దిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడ్ లో ఎంపిక కాగా, 3462 మంది లబ్దిదారులని గుర్తించినట్లు తెలిపారు. 1888 మంది లబ్దిదారులకు వంద శాతం దళిత బంధు లబ్ది చేకూర్చగా, మిగిలిన 1574 మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి, గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్ల మొత్తం పోనూ, రూ. 28 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో, రూ. 2 కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి, మంజూరు యూనిట్ల స్థితిగతులు ఆరా తీస్తారని, దళిత బంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబంధించి, లబ్దిదారులకు రెండో దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలి, వారి ఆర్థికాభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి, నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు.

సమీక్ష లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు యూనిట్లు, వాటి స్థితిగతులను వివరించారు. ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల ఎంపిపి కె. పూర్ణయ్య, జెడ్పిటిసి పి. తిరుపతి కిషోర్, గ్రామ ప్రత్యేక అధికారులు/వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో సంక్షేమ అభివృద్ధి పథంలో తెలంగాణ

సి కే న్యూస్ ఆగస్ట్ 03:ఒకేసారి(అసలు వడ్డీ మొత్తం కలిపి) రైతు రుణమాఫీ ఒక లక్ష యాభై వేల వరకు ఉన్న రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరిగింది.రెండు లక్షల లోపు ఉన్నవారికి అతి త్వరలోనే రుణమాఫీ జరుగుతుంది.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రాల్లో చేయని విధంగా రైతు పక్షపాత తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసి చూపించింది.గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన,ఇప్పటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రమంగా ప్రణాళిక ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పెట్టుకుంటూ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 రూపాయలకి గ్యాస్ సిలిండర్,గృహ వినియోగదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలోనే అమలు చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి గ్యారెంటీ ఒక్కొక్కటిగా ప్రతి సంక్షేమ పథకం అమలుపరుచుకుంటూ,తెలంగాణ నిరుద్యోగులకు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలు నిర్వహించడం ద్వారా మరింత మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.తక్కువ డబ్బుతో ఎక్కువ మందికి ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ,మన రాజధాని హైదరాబాద్ తో సహా ప్రతి జిల్లా,మండల, పట్టణ,
,గ్రామాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ వచ్చే ఎన్నికల్లో కూడాప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంను రెండోసారి ఆశీర్వదించేటట్లు ప్రజా పాలన కొనసాగుతుంది.మన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యమన ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ క్రమక్రమంగా సమస్యను తీర్చుకుంటూ ఆలేరు నియోజకవర్గం నడిపించడంలో ముందుంటున్నారు.రైతులు, నిరుద్యోగ యువత, మహిళ సోదరీమణుల తరపున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వం వీప్ ఐలయ్య కి కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

సికె న్యూస్ ప్రతినిధి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి సోమవారం నుంచి మొదలు కానున్న శ్రావణమాసం విశిష్టతను, నియమాలను వివరించారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అదే విధంగా కల్వకుర్తి నియోజకవర్గం ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన భాస్కరాచారి కుమార్తె అఖిల తన జన్మదినం సందర్భంగా 25 కిలోల బియ్యం, కూరగాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అఖిలను సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, అంచ రాములు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

సికె న్యూస్ ప్రతినిధి.పాలేరు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో సూర్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని, రాజుపేటలో విజయ రెడ్డి కుటుంబాన్ని, జుజ్జుల్ రావుపేటలో శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాలను, కూసుమంచిలో చెన్ను వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత క్యాంపు పోస్టర్ ను రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నేలకొండపల్లి మండలంలో చావా లెనిన్ బాబు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనంతనగర్ లోని గురుకుల పాఠశాలలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు.

రోడ్డు ప్రమాదం లో చనిపోయిన నాగరాజు కుటుంబానికి దశ దిన కర్మలకు ఆర్థిక సహాయం .

- వాజేడు ఆటో యూనియన్ ఔదార్యం.
- దశ దిన కర్మ కాండలకు ఆర్థిక సహాయం.

సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ తల్లండి నాగరాజు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు.వాజేడు ఆటో యూనియన్ తమ తోటి ఆటో కార్మికుడు మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చారు. ఆటో కార్మికులు తమ ఐక్యతను చాటారు. వాజేడు మండల అధ్యక్షుడు లేగల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు అంతా ఒక్క తాటిపై నిలబడి, తమ సోదర కార్మికుడు అకాల మరణానికి సంతాపం తెలుపుతూ, దశ దిన కర్మకాండలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. ఈ మేరకు,సభ్యులు మృతి చెందిన నాగరాజు తల్లి తల్లాడి సమ్మక్క కు, 5,100/బి.నగదును అందించారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. యూనియన్ సభ్యులు వేములవాడ రత్నప్రసాద్, కొగిల రాజు, కొప్పుల గంగయ్య,జనగాం కేశవరావు, జిమిడి చిరంజీవి, ఎట్టి నాగేంద్రబాబు,కుప్ప రాకేష్, బద్ది నరసింహారావు,ముడిగ శివ,తిప్పనపల్లి సమ్మయ్య,బాగుతు సిద్దార్ధ, ఇలెందుల వేణు,కుమ్మరి ఎల్లారవు, అంగల సాయి కుమార్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్డు క్రాంతి అలియాస్ బక్కన్న ఆధ్వర్యంలో రోడ్డు గుంతలను పూడ్చడం .

సీకే న్యూస్ ఆగస్టు 3 ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ, బీసీ కాలనీలో గృహ యజమానులు సొంత నల్లల కోసం గుంతలు తీయడం, అకాల వర్షం వల్ల రోడ్డు ఎక్కువ గుంతలు పడడం వల్ల చెరువు వద్దకు వెళుతున్నటువంటి వారు, ఆ రహదారి గుండా వెళుతున్న ప్రజలు, బాలింతలు ,ఆటోలో వెళ్లాలనుకున్నవారు, కాజీపేట, వరంగల్ , చెరువు వద్దకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందికరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నారు. అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని, అతిపిన్న వయ సు కలిగిన క్రాంతి అక్కడ ఉన్న యువతతో గుంతలు నన్నింటిని పూడ్చడమైనది. అది చూసిన ఎస్సీ బీసీ కాలనీ వాసులందరూ సంతోషాన్ని వ్యక్తపరిచినారు.

కల్లూరు మండల బీఆర్ఎస్ జడ్పీటీసీ,ఎంపీటీసీ లను సన్మానించిన సంద్ర.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.కల్లూరు పట్టణంలోని ఇమజ్ ఫంక్షన్ హల్ యందు శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు అధ్యక్షతన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య మండల బీఆర్ఎస్ జడ్పీటీసీ, ఎంపీటీసీ లను ఘనంగా సన్మానించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారు చేసిన సేవలు కొనియాడుతూ, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాలనేవి శ్వాసితంకాదని ప్రజలకు మనం చేసే సేవలె ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా మిగిలిపోతాయి అని ప్రజాసేవ వారికీ పదవితో పనిలేదని తెలిపారు, కల్లూరు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదవీకాలం ముగిసిన కల్లూరు మండలం జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలకు, ఘన వీడ్కోలు సన్మాన సభ నిర్వహించడం జరిగింది.
ఈ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంద్ర మాట్లాడుతూ తమ పార్టీ తరఫున ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించిన వారు తన పదవి కాలంలో తన సహకారంతో మండల పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మండల అభివృద్ధి కి ఎంతో కృషి చేయడం జరిగిందని ఈ సభలో తెలిపారు, అదేవిధంగా పదవి విరమణ పొందిన వారు నిరంతరం ప్రజల కష్టాలలో, పనులలో, పాలుపంచుకోవాలని, అవసరమైతే, తను కూడా ప్రజా ఉద్యమాలు చేయటానికి , రెడీగా ఉన్నానని, తెలిపారు, ఈ సన్మానం ను కల్లూరు జెడ్ పి టి సి కట్ట అజయ్ కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, పార్టీ తరఫున ప్రాతినిధ్యం మించిన ఎంపీటీసీలకు, కో ఆప్షన్ సభ్యులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, చిన్న కోరుకొండి పోచవరం సొసైటీ అధ్యక్షులు మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాధుల నుంచి శిశువును రక్షించేది తల్లిపాలే..

తల్లిపాల వారోత్సవాల్లో సూపర్వైజర్ సుజాత.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. శిశువు పోషక అవసరాలు తీర్చేది తల్లిపాలని, వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేది కూడా తల్లిపాలేనని ఐసిడిఎస్ సత్తుపల్లి సెక్టార్ సూపర్వైజర్ సుజాత తెలిపారు. శనివారం సత్తుపల్లి మున్సిపాలిటీ లోని జీనుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. తల్లి,బిడ్డ మధ్య ప్రేమ పూర్వక సంబంధం పెంచేది తల్లిపాలేనన్నారు. శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను సరైన నిష్పత్తిలో తల్లిపాలు అందిస్తుందన్నారు. అలర్జీ, అనారోగ్యం, ఊబకాయం నుంచి రక్షిస్తుందన్నారు. డయాబెటిస్ క్యాన్సర్ వ్యాధులు రాకుండా తల్లిపాలు అడ్డుకుంటుందన్నారు.నిత్యం అందుబాటులో ఉండే తల్లిపాలు తాజాగా, శుభ్రంగా సురక్షితంగా ఉంటాయన్నారు. తల్లిపాలు సేవించటం వల్ల అతిసారం, కడుపునొప్పి రాదన్నారు. అండాశయ, బోన్ క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందన్నారు. పిల్లలు ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే తల్లిపాలు తప్పక తాగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం టీచర్ జక్కుల ఉషారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

"ముర్రి పాల" లో వ్యాధి నిరోధక శక్తి

- చిన్నపిల్లల ఆరోగ్యం తల్లి "ముర్రి పాల" లోనే
- గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తల్లిపాల వారోత్సవము
- బాలింతలకు పలు సూచనలు ఇచ్చిన ఏఎన్ఎం జయమ్మ

సీకే న్యూస్ ప్రతినిధి, చిన్నంబావి:
చిన్నంబావి మండలం లోని లక్ష్మీ పల్లి గ్రామం లో తల్లిపాల వారోత్సవాలను గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించడం జరిగింది బాలింత లను పిలిచి బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వారికి వివరించడం జరిగింది మురు పాల వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు వివరించి తెలియజేసిన ఏఎన్ఎం జయమ్మ అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు పుట్టిన అరగంట లోపే పిల్లలకు తల్లిపాలు పట్టించాలని ఆరు నెలలు లేదా రెండు సంవత్సరాల వరకు కంటిన్యూగా తల్లిపాలు పిల్లలకు అవసరమని వారు తెలిపారు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరు సంవత్సరాలు కచ్చితంగా తల్లిపాలు అందేలా చేసుకోవాలని పలు అంశాలు గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది పాత టైర్లలో తొట్టి లలో నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలని నీరు నిల్వ ఎక్కువ ఉన్నచో దోమలు ఈగల ఎక్కువగా ఉంటాయనీ వీటి వలన టైఫాయిడ్ మలేరియా మరియు ఇతర రోగాలు రావడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తమ ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ , మండల ఎంపీఓ ఏఎన్ఎం జయమ్మ ఆశ వర్కర్స్, కృష్ణవేణి,రాధా, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి ,ఉమారాణి ,గర్భవతులు బాలింతలు, మరియు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు

కల్లు గీత కార్మిక సంఘం కమిటీ సమావేశం.

కల్లుగీత కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో .పలుసం స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోనీ జయరాములు. జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య .రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు గౌడ్. వలిగొండ మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం గౌడ్ .మండల కమిటీ సభ్యులు కొండూరు అంజయ్య గౌడ్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు .
.అమరుల యాదిలో. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆగస్టు 2 నుండి ఆగస్టు 18 వరకు జయంతి మహోత్సవాలు జరుపుకోవాలని స్మరించుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు. గీతా కార్మికులకు పిలుపునిచ్చినారు.
ఈ కార్యక్రమంలో మండలంలోని 37 గ్రామాల అధ్యక్షులు. కార్యదర్శులు .పాల్గొని ఈ సమావేశం దిగ్విజయం చేసినారు. కార్యక్రమంలో లింగరాజు పల్లి గౌడ సభ్యులు గంధ మల్ల గోపాల్ . బోడిగే ఆనంద్ .బాలగోని నరసింహ గోపగోని కిషన్ బొడిగే నరసింహ. దుపెల్లి గౌడ సంఘం సభ్యులు పలుసం స్వామి. తండా వెంకటేశం పబ్బతి మల్లేశం ధనంజయ కొండూరు ఆంజనేయులు పబ్బు స్వామి పబ్బు సెట్టయ్య అధిక సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సుంకిశాల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత .

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య .
- మరియు ఈతపు రాములు ఆధ్వర్యంలో.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు. 19500 రూపాయలు. మొగిలి పాక యాదయ్య . కు
చెక్కును అందజేయడం జరిగింది .
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య .ఈతపు రాములు . వారి ఆధ్వర్యంలో చెక్కును అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలపల్లి వీరస్వామి .మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ. బొక్క బుచ్చిరెడ్డి .రాచమల్ల శంకరయ్య .రాచమల్ల స్వామి .పోలేపల్లి బాల నరసింహ. జంగయ్య సత్యనారాయణ రెడ్డి సత్యనారాయణ గౌడ్ లక్ష్మీనారాయణ మోహన్ రెడ్డి శంకరయ్య మంగారెడ్డి నరసింహ మల్లేశం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు...

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : రాష్ట్రంలో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి, భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్. పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్ధీకరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్. స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి, సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్. మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్. సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్. ప్రోసీడింగ్లు జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్. సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్. కింద ఉన్న దరఖాస్తులను మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఎల్. ఆర్. ఎస్. ప్రక్రియ సూచించి సమయంలోగా పూర్తి చేయుటకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లి లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా

సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 03 రిపోర్టర్ (కొండి శ్రీనివాస్)చేగుంట మండల్ పోలంపల్లీ లో అంగన్ వాడి కేంద్రం లో ఘనంగా తల్లి పాల వారోత్సా వాలు అంగన్వాడి టీచర్ అధ్యక్షతన నిర్వహించారు అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముక్యత గురించి అవగాహన కల్పిస్తూ .పుట్టిన ప్రతి బిడ్డ శ్రేష్టం తల్లిపాలే .ముఖ్యం. పోత పాలు వాడరాదు అని అన్నారు .మరియు. వి. హెచ్ ఎస్ ఎన్ డి విసిట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో.పి హెచ్ సీ .డాక్టర్ అనిల్ కుమార్ పీ హెచ్ ఓ సంపతమ్మ ఏ ఎన్ మ్ నాగమ ని ఏఎన్ఎం కిరన్ కుమారి. ఆశ వర్కర్ లక్మి .ఆయమ్మ రజిత గర్భిణి స్త్రీలూ బాలింతలు 0-6 స%శీ% రాల పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తు లు పాల్గోనడం జరిగింది.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

- మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాల పై విద్యార్థులకు అవగాహన.
- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03,భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ట్రాఫిక్ రూల్స్ మరియు డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఏస్. మధు ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అతి వేగం ట్రాఫిక్ నియమాలు పాటించుటపోవడంతో కారణం అని అన్నారు. చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం, కార్లు నడిపే వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోకపోవడం వలన మరణాల సంఖ్య పెరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించాలని వాహనదారులను కోరారు. అలాగే చిన్న పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని అన్నారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్ అంధకారంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు మారకతవ్యార కు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్రమ శిక్షణతో బాధ్యతయుతంగా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రామకృష్ణ , రమేష్ కళాశాల
ప్రిన్సిపాల్ హెచ్ .వెంకటేశ్వరావు, ఎన్ ఎస్ ఎస్, పి ఓ ఆనంద బాబు అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, తోట, జయప్రసాద్ , మాన్సింగ్
సామాజిక కార్యకర్త కొప్పుల .మురళి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించకూడదు...

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ డిమాండ్

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 03:భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక తెలుగు రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి తెలుగు రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు.ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలానికి వారు పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని గౌరవించుకుంటున్నాము.కానీ శుక్రవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదు సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్పరనీయం కానీ సురవరం ప్రతాప్ రెడ్డి ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీ రాములు పేరును తొలగించడం భావ్యం కాదు సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం కొత్త ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి వారిని గౌరవించాలి.తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము..ఈ సమావేశంలో సముద్రాల శ్రీనివాస్ (యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ కమిటీ అధ్యక్షులు),కస్తూరి వెంకటేష్ (యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా కోశాధికారి) సముద్రాల పాల్గొన్నారు.

ఇస్లావత్ తండా వద్ద భక్త రామదాసు ప్రాజెక్ట్ జల ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి

సికే న్యూస్ ప్రతినిధి,తిరుమలాయపాలెం: పాలేరు రిజర్వాయర్ వద్ద గల భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి జలాలు విడుదల చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రాత్రి ఇస్లావత్ తండా వద్ద జల ప్రవాహాన్ని పరిశీలించారు. ఇక్కడినుంచి ఎస్సారెస్పీ కాలువలకు నీరు పారనండడంతో అక్కడి పరిస్థితిని పరిశీలించి.. జలాలకు పూలాభిషేకం చేసి మొక్కారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో 19 మంది నిందితులపై కేసు

- 13మంది నిందితుల రిమాండ్
- పరారీలో 6మంది నిందితులు
- పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

పెబ్బేరు ఆగష్టు03 (సీ కే న్యూస్)పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిళ్ళ గ్రామానికి చెందిన మోతే చింతలయ్య కుటుంబ సభ్యులపై దాడి చేసిన సంఘటనలో చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గగనం మహేష్ తో పాటు కర్నూలుకు చెందిన 13 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి చెలిమిళ్ళ గ్రామానికి చెందిన మోతే చింతలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు,దర్యాప్తు అనంతరం 19మంది నిందితులపై కేసు నమోదు చేసి 13 మంది నిందితులను రిమాండ్ పంపించినట్టు తెలిపారు. వివరాల్లోకి వెళితే.మోతే చింతలయ్య ఇంటి పక్కన రోడ్డు పక్కన ఉన్న ఉన్న కంచెను ఆటతో తగిలిస్తున్నాడని అడగగా గగనం మహేష్ అతని తండ్రి రామస్వామి నానా బూతులు తిడుతూ అతనితో దాడి చేశారు. ఇట్టి విషయంపై పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుందాం అని పిలిచిన రాకుండా వారిపై కక్ష పెంచుకొని దాడి చేసి కొట్టాలని ఉద్దేశంతో మహేష్ తన తండ్రి రామస్వామి మరి రామస్వామి అన్న కొడుకులు ఆయన బీముడు హరికృష్ణ మహేష్ బాబు కర్నూలుకు చెందిన వ్యక్తులను పిలిపించి దాదాపు 15 మంది వ్యక్తులు కలిసి గురువారం రాత్రి కట్టెలను తీసుకొని మాపై దాడి చేశారు. మాకు రక్తపు గాయాలయ్యాయని బాధితులు తెలిపారు ఈ విషయంపై 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారణ జరిపారు. ఇంత కేసు విషయంలో 19 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆరు మంది పారారులో ఉండగా 13 మందిని రిమాండ్ పంపించిన ఎస్సై తెలిపారు.మిగతా వారిని త్వరలో పట్టుకొని వారిని కూడా రిమాండ్ కు పంపిస్తామని ఎస్ఐ తెలిపారు

మంత్రి పొంగులేటి చేతుల మీదుగా 101 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వంద పడకల ఆస్పత్రి తిరుమలాయపాలెంలోనే కడతామని హామీ

సికే న్యూస్ ప్రతినిధి ,తిరుమలాయపాలెం: పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ తమ ప్రభుత్వ పాలన సాగుతో%శీ%దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 101 మందికి రూ.28 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ తమ పాలన సాగుతోందని అన్నారు. వామపక్ష పార్టీల నాయకులు మంత్రిని కలిసి వంద పడకల ఆస్పత్రి ని ఇక్కడే నిర్మించాలని విన్నవించగా.. మంత్రి వెంటనే స్పందిస్తూ ముందుగా ప్రకటించినట్లుగా ఇక్కడే నిర్మిస్తామని, మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చేస్తామని అభయమిచ్చారు. మండల కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలంలో షాపింగ్ మాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ బోడా మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రామ సహాయ%శీ% అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా నవ్వుల బండ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు

- డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు
- పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు తాగించాలి

సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్: ఒకటో తారీకు నుండి ఏడవ తారీకు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నువ్వులబండ అంగన్వాడి కేంద్రంలో అవగాహన సందస్సును నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో అంగన్వాడి నిర్వాహకురాలు బట్టు ఉష మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుంది, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని తెలుపుతూ ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని బాలింతలు పాలు పండ్లు గుడ్లు వంటి బలమైన ఆహారం తీసుకోవాలని అక్కడికి వచ్చిన తల్లులకు అవగాహన కల్పిస్తూ, ఏడవ నెల నుండి అదనపు ఆహారం అందిస్తూ, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని అక్కడికి వచ్చిన తల్లులకి తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వై శైలజ, కే పద్మ ఆయా రేణుక, కాలనీవాసులు, అరుణ, కే సుజాత, తల్లులు, మహిళా సంగం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన నూతన మండల కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షులుగా ఇస్లావత్ రాములు నాయక్

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 3,సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ని శనివారం ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా ఇస్లావత్ రాములు నాయక్, ఉపాధ్యక్షులుగా నునావత్ లక్ష్మీపతి నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ లక్ పతి నాయక్, కార్యదర్శిగా బానోత్ రాజు నాయక్ , యువసేన మండల ప్రధాన కార్యదర్శిగా బోడ శేఖర్ నాయక్, రైతు యువసేన మండల అధ్యక్షులు ధరావత్ బాల నాయక్, ను నియమించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపకుడు ప్రణాళిక కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు ఈ నెల 8వ తారీకు హైదరాబాద్ సరూర్ నగర్ లో బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జిల్లా కమిటీ సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు .మండల అధ్యక్షులు ఇస్లావత్ రాములు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల అన్నపట్ల పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లు గుగులోతు బద్రు నాయక్, లావుడియా వెంకటేష్ నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్ , జిల్లా కార్యదర్శి భదవత్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు అన్నప్రసాదం వితరణ.

తల్లాడ ఆగష్టు 3 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం రీజన్ చైర్ పర్సన్ బిపిసి రావు జన్మదినోత్సవ సందర్భంగా వ్యవసాయ కూలీలకు 50 మందికి అన్న ప్రసాదం వితరణ. అధ్యక్షులు మాట్లాడుతూ రీజయన్ చైర్ పర్సన్ డిపిసి రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వ్యవసాయ కూలీలకు అన్నప్రసాధన వితరణ చేయడం సంతోషంగా ఉంది అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రీజయన్ చైర్ పర్సన్ డిపిసి రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, ఎర్రి నరసింహారావు, చాపల నరసింహారావు, ఎస్ బి ప్రసాద్ వ్యవసాయ కూలీలు రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం జాబ్ క్యాలెండర్.

- ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్.
- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03, రాష్ట్ర ప్రభుత్వం జ్యాబ్? క్యాలెండర్? విడుదల చేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ భద్రాద్రి జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద నిరుద్యోగుల తో కలిసి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన ?మాట్లాడుతు జాబ్? క్యాలెండర్? నిరుద్యోగులకు ఒక వరమన్నారు. ప్రభుత్వ ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయని తెలిపారు. పదేండ్ల కాలంలో ఒక్క జాబ్?క్యాలెండర్? విడుదల చేయలేని అసమర్థ బీఆర్ఎస్? నేతలు విమర్శలకు దిగడం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని ఆఖరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను దొడ్డి దారిలో అమ్ముకున్న బిఆర్ఎస్ నాయకులకు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదన్న విషయం వారి మాటల ద్వారా స్పష్టమవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు జినుగు అరుణ్, తాళ్ల రాజేష్, లావుడియా గౌతమ్, షేక్ షాను, మాలిక్ దీపక్, మోహిన్, విక్రం, కందాల విజయ్ కుమార్, రాచకొండ సాయి, తదితరులు పాల్గొన్నారు....

ఫోటోగ్రఫీ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో జరిగే ఆత్మీయ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ చేతులమీదగా

సి కే న్యూస్ :ఆగస్టు 3: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ మణికొండ మున్సిపాలిటీలోనీ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మరియు హైదరాబాద్ లోని కోటిలో నవీన్ టెక్నాలజీ,టోక్యో జపాన్ లో తొండుపల్లి గ్రామంలోని ఎంఎస్ గార్డెన్ లో జరిగే రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ ఆత్మీయ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ గౌడ్,విజయ్, శివ, మణికొండ అధ్యక్షులు రాజు, విజయబాస్కర్,మరియు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి.

సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు.

సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా సిపిఐ కార్యకర్తలు గ్రామస్థాయిలో పనిచేయాలని, ములుగు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు కోరారు. శనివారం ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి, వాజేడు మండలానికి సిపిఐ నూతన కార్యవర్గాన్ని సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ, భారీ వర్షాలు, గోదావరి వరదలు కారణంగా, అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, గోదావరి ముప్పుకు గురయ్యే గ్రామాలను ప్రభుత్వం సర్వే నిర్వహించి, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే భారీ వర్షాలు వరదల కారణంగా ఇల్లు కూలిపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయాలని,పక్కా ఇళ్ళు మంజూరు చేయాలని., ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి, ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వాజేడు మండల సిపిఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కమిటీ కార్యదర్శిగా నీళ్ళేబోయిన రవీందర్, సహాయక కార్యదర్శి గా గార రాంబాబులతో పాటు పార్టీ అనుబంధ సంఘాల కార్యవర్గాన్ని హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు ప్రకటించారు . భవిష్యత్తు కార్యాచరణ, మరియు రాజకీయ సమీక్ష ఇవ్వటం జరిగింది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై రాజకీయ రిపోర్ట్ ను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ ఛేశారు. సీనియర్ సిపిఐ నేత ఆచంటి ప్రసాద్, బట్టి సంతోష్ ,కోడె రమేష్, కొప్పుల శ్రీను, గగ్గురి ప్రసాద్, మహిళా సంగం నుంచి తొర్రం సరోజిని , బొల్లె వెంకటేశ్వర్లు పలువురు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు అమృతధార : ఎంపీటీసీ పెపెటి వీరబాబు .

పెడన, సీకే న్యూస్ ప్రతినిధి తల్లిపాలు శిశువుకి అమృతధార వంటివని మల్లేశ్వరం ఎంపీటీసీ సభ్యులు పెపెటి వీరబాబు అన్నారు .తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమంలో బాగంగా శనివారం మల్లేశ్వరం సచివాలయం పరిదిలోని కొర్లపాడు ,నారాయణపురం గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రలు లొని గర్భిణీలు ,బాలింతలకు మల్లేశ్వరం గ్రామ అంగన్వాడి కేంద్రం 2 లో స్త్రీ శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో గర్భిణిలకు ,బాలింతలకు తల్లిపాల వల్ల శిశువుకు కలిగే ఉపయోగాల గురించి గర్భిణిలకు ,బాలింతలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పాల్గొన్న మల్లేశ్వరం ఎంపీటీసీ సభ్యులు పెపెటి వీరబాబు మాట్లాడుతూ తల్లిపాలు శిశువును న్యుమోనియా మరియు అతిసారవ్యాధి నుంచి కాపాటుందన్నారు .తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు .తల్లిపాలు అధిక రక్త పోటు ,మధుమేహం ,స్థూలకాయం వచ్చే అవకాశాలను తగ్గిస్తుందన్నారు .తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము ,గర్భాశయం ,అండాశయ లకు కేన్సర్ ప్రమాదాలు సోకవన్నారు .తల్లిపాలు ఇవ్వడంవల్ల అదనపు బరువు తగ్గడానికి ఉపయోగపడుతుందన్నారు .మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని వివరించారు .ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ పెద్దింట్లమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు కె సుజాత ,పి నాగేంద్రకుమారి ,పి నాగమణి ,సిహెచ్ వెంకటేశ్వరమ్మ ,ఎల్ సుజాత ,సీతమ్మ ,ఆశ వర్కర్ జొన్నలగడ్డ నాగలక్ష్మి ,గర్భిణిలు ,బాలింతలు పాల్గొన్నారు .

ప్రజల ఆరోగ్యాల పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ: మంత్రి

కృష్ణా జిల్లా, మచిలీపట్నం, సీకే న్యూస్ ప్రతినిధి ప్రజల ఆరోగ్యం పట్ల ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, కూచిపూడిలో రవిప్రకాష్ సిలికానాంధ్ర ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ధన్వంతరి వార్డును ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, మండలి బుద్ధప్రసాదులతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు ఎన్నారై కూచిబొట్ల ఆనందును మంత్రి అభినందించారు. ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, మండలి బుద్ధప్రసాదులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఎవ్వరూ వైద్యం అందక ఇబ్బందులు పడకూడదని సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని కొనియాడారు. రవిప్రకాష్ సిలికానాంధ్ర ఆసుపత్రి ప్రజలకు మంచి వైద్యాన్ని అందిస్తుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కాలేజీ లో 'ఎథికల్ హ్యాకింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ ' పై మూడు రోజుల వర్క్ షాప్

కృష్ణ జిల్లా మచిలీపట్నం సీకే న్యూస్ ప్రతినిధి స్థానిక డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కాలేజీ లో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ,స్టూడెంట్ మిత్ర,సుప్రజ టెక్నాలజీస్ సంయుక్త ఆధవర్యంలో 'ఎథికల్ హ్యాకింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ ' అంశంపై మూడు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులకు ఎథికల్ హ్యాకింగ్,ఇండస్ట్రీ సెక్యూరిటీ టూల్స్ పై శిక్షణ నిర్వహించడం జరిగింది .కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి. రవి కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి.నాగ జ్యోతి ,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీమతి ఎ న్.సుష్మ , డాక్టర్.అబ్దుల్ నబీ ,సుప్రజ టెక్నాలజీస్ సి. ఇ. ఒ . సంతోష్ చవులాది పాల్గొని సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి సహకరించిన స్టూడెంట్ మిత్ర అధినేత ఎ.నోబెల్ ని అభినందించారు.విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు మెరుగైన ప్రదర్శన చేసిన వారికి ఇంటర్నిష్ అవకాశం కూడా కల్పించారు.

ఆగస్టు-9,10 వ తేదీల్లో జరిగే ఆదివాసి హక్కుల సంఘీబావ సదస్సును జయప్రదం చేయండి

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్

ఆదివాసి హక్కుల పోరాట సంఘీబావ వేదిక తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ల బాగాస్వామ్య సభ్యులు రషీద్ ద్రావిడ అధ్యక్షతన వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన కరపత్రాల ఆవిష్కరణ.

9, 10 ఆగస్టు 2024, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్లింగంపల్లి, హైదరాబాదులో ఆదివాసి హక్కులు–కార్పొరేటీకరణ సంఘీభావ ఉద్యమాలు అనే అంశాలపై జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. శనివారం రోజు స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల బాలాజీనగర్ ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, ఆదివాసి హక్కుల సంఘీబావ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ల బాగస్వామ్య సభ్యులు రషీద్ ద్రావిడ అధ్యక్షతన పై కార్యక్రమం జరిగింది.

ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని, భారత ప్రజలు తమ కోసం తాము రాసుకొని ప్రకటించుకున్న రాజ్యాంగమే ప్రాతినిధ్య ప్రభుత్వాలకు మార్గ దర్శకం కావాలని వెల్లడించారు. చట్టబద్ధ పాలన లేకుండా అసమానతలకు, వివక్షలకు గురవుతున్న ప్రజలకు రక్షణ ఉండదని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగబద్ధ పాలన దిశగా మన సమాజం చాలా సుదీర్ఘ ప్రయాణం చేసినా, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదని అన్నారు. అనేక పోరాటాల అనుభవం నుంచి జీవితం ఉన్నతంగా ఎదగాలని, రక్షణ ఉండాలని, మానవీయం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, దీని వెనుక వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజాస్వామిక ఆందోళన ఉన్నదని, ఇందులో భూస్వామ్యానికి వ్యతిరేకంగా పేద రైతులు, కూలీలు చేసిన ఉద్యమాలు ఉన్నాయన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా దళిత బహుజనులు చేసిన విముక్తి పోరాటాలు, శ్రమ దోపిడీ నుంచి బైట పడి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలనే కార్మిక పోరాటాలు, అన్ని వర్గాల్లోని, కులాల్లోని, మతాల్లోని స్త్రీలు చేసిన పితృస్వామ్య వ్యతిరేక తిరుగుబాట్లు, అడవిలోకి చొరబడాలనుకున్న మైదాన ప్రాంత రాజ్యాలకు, రాజరికాలకు, బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఆదివాసీ పోరాటాలు మత ప్రమేయం లేని బహిరంగ జీవితం కావాలనే లౌకిక విలువల కోసం అన్ని మతాల ప్రజలు చేసిన పోరాటాలు,

ప్రజా జీవితం నుంచి వచ్చిన ఈ పోరాటాలతోపాటు అద్భుతమైన విలువలను నెలకొల్పాయని గుర్తు చేశారు.

దేశం ప్రజాస్వామిక సమాజంగా మారాలంటే ఈ ఆదర్శాలన్నీ అమలు కావాలని రాజ్యాంగ రచయితలు గట్టిగా అనుకున్నారని పేర్కొన్నారు. దీని కోసం రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులు ఇచ్చి, ప్రభుత్వం ఎట్లా నడుచుకోవాలో ఆదేశిక సూత్రాలను ప్రకటించి, పీడిత సమూహాలు మిగతా ప్రజలతో సమానంగా ఎదగడానికి, చట్టబద్ధ రక్షణ పొందడానికి ప్రత్యేక చట్టాలను తనతో భాగం చేసుకుందని, కానీ ఆదివాసులకు అలాంటి ప్రత్యేక చట్టాలను కల్పించలేదని మండిపడ్డారు. ముఖ్యంగా పెట్టుబడి ప్రపంచీకరణకు అనుగుణంగా ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను తీసుకొచ్చిన పిమ్మట, అప్పటి నుంచి ప్రజల జీవనోపాధుల విధ్వంసం, నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలు తీవ్రమయ్యాయని, ప్రభుత్వం ప్రజలు వదిలేసి మార్కెట్ కోసం పని చేయడం మొదలు పెట్టిందని అన్నారు.

ఈ అంతర్జాతీయ ఆర్థిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముప్పై ఏళ్ల కిందటి ప్రైవేటీకరణ కార్పొరేటీకరణగా విశ్వరూపం ధరించి, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ల చేతిలోకి వెళ్లిపోయాయని, ఇంకో పక్క గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల్లోని సహజ వనరుల మీద కార్పొరేట్ సంస్థల పట్టు బిగించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను పూర్తిగా మార్చేశాయని అన్నారు. దేశంలోని ఆదివాసీ ప్రాంతాల అడవుల్లోని సహజ వనరులను సొంతం చేసుకోడానికి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుమతి ఇవ్వడంతో, ఆదివాసుల అస్తిత్వం సంక్షోభంలో పడిపోయిందని, దీన్నుంచి బైటికి రావడానికి ఆదివాసులు పోరాడుతున్నారని, తమకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కోసం జీవన్మరణ ఉద్యమాల్లో తలమునకలయ్యారని వెల్లడించారు. వాళ్లను అణచివేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మారణకాండకు పాల్పడుతున్నదని,

ఇందులో భాగంగా మధ్య భారతదేశంలో గత ఐదారు నెలలుగా వందలాది మంది ఆదివాసులను భారత సైనికులు, పోలీసులు కాల్చేశారని అన్నారు. అడవిలో ఆదివాసులు ఉన్నంత వరకు అక్కడి వనరులను స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదని ప్రభుత్వాలకు తెలిసిపోయి, వాళ్లను అక్కడి నుంచి నిర్వాసితులనైనా చేయాలి, లేదా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ కగార్ పేరిట అంతిమ యుద్ధాన్ని అటు మావోయిస్టులను, ఇటు ఆదివాసులను ఏకకాలంలో అణిచివేతకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఆదివాసులు చేస్తున్న పోరాటం కేవలం వాళ్ల జీవితానికి, సంస్కృతికి సంబంధించింది మాత్రమే కాదని, దేశ ప్రజలందరికీ చెందాల్సిన సహజ సంపద గుప్పెడు మంది కార్పొరేట్ల సొంతం కావడం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రానికి వ్యతిరేకం అని అన్నారు. ఈ అవగాహనతో ఇవాళ దేశ ప్రజలందరూ ఆదివాసుల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. అడవుల్ని కాపాడి, పర్యావరణాన్ని పరిరక్షించుకొని, కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అని, ప్రజల సంక్షేమాన్ని వదిలేసి కార్పొరేట్ల కోసం ఆదివాసులను చంపేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఈ మాట దేశమంతా వినిపించేలా ఎలుగెత్తి చాటవలసి ఉన్నదని అన్నారు. ఇందులో భాగంగా ఏర్పడ్డ 'ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక' అఖిల భారత సదస్సు తలపెట్టిందని, దీన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యమకారులను, పర్యావరణ ప్రేమికులను, ప్రజాస్వామికవాదులను,పీడిత ఆదివాసీలను కోరారు. ఈపై కార్యక్రమంలో పిడిఎం చంద్రమౌళి, ఇఫ్టూ షేక్ షావలి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ టి.కాలేషా, సైయద్, టివిఐవి మబ్బుబాలు, భారత్ బచావో సోమయ్య తధితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

పదవికే విరమణ... ప్రజా సేవకు కాదులి....

సంద్ర వెంకట వీరయ్య....
ప్రజాసేవలో ఈ ఐదేళ్లు నన్ను నేనే మర్చిపోయా...
సంద్రా సారాధ్యంలో మండలంలో పనిచేసి ధన్యజీవినయ్య..
ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...

తల్లాడ ఆగస్ట్ 03, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ .... పదవికి విరమణ కానీ.. ప్రజాసేవకు విరమణ కాదని.. ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలే ప్రామాణికంగా పెట్టుకుని పని పనిచేయడమే నిజమైన నాయకుని లక్షణమని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు.

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు గత ఐదు సంవత్సరాలుగా మండల కేంద్రంలో ఎంపీపీగా విధులు నిర్వహించి ఈనెల 5వ తారీఖున పదవీ విరమణ చేయనున్న ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా ఎంపీటీసీలకు శనివారం మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఆత్మీయ వీడ్కోలు సభ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగింది ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్రా వెంకట వీరయ్య హాజరై ముందుగా మండలంలో గతంలో ఎంపీపీలుగా విధులు నిర్వహించి మరణించిన రాయల వెంకట శేషగిరిరావు,చల్లా రంగయ్య,కాంపెల్లి రాములకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపైనే పనిచేసే వారే నిజమైన నాయకులుగా గుర్తించబడతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు నియోజకవర్గ అభివృద్ధికి నా శక్తి మించి పని చేశానని అందుకు ప్రతి గ్రామంలో నాపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు నేను ఎన్నటికీ మర్చిపోలేనని,ఇదే సంతృప్తితో ముందుకెళ్తున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు..

అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసేవలో ఈ ఐదు సంవత్సరాలు నన్ను నేనే మర్చిపోయాననీ, సంద్రా సహకారంతో మండలంలో అభివృద్ధి ఎంతో జరిగిందని ఆయన సారాధ్యంలో పని చేయడం వలన నేను ధన్యజీవి నైనానని నాకు అధికారం ముఖ్యం కాదని అభివృద్ధే ముఖ్యమని, ప్రజలతో గడపని రోజు నేను ఊహించలేనని ఈ ఐదు సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో పనిచేయడానికి నాకు అవకాశం కల్పించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య కు మరియు నన్ను ఎన్నుకున్న మీకు ఎప్పుడూ రుణపడి ఉంటానని నేను గత 20 సంవత్సరాల నుండి వామపక్ష పార్టీలలో పనిచేసి అధికారపక్షంలో ఉన్నా కూడా సమస్యలపై ప్రశ్నించే తత్వంతోనే ఉన్నానని అధికారాలు శాశ్వతం కాదని ప్రజల ఆధారాభిమానాలే శాశ్వతమని, నా ప్రయత్నం నిత్యం ప్రజా సమస్య లు తీర్చడానికే సంద్ర నాయకత్వంలో అడుగులు వేస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పెనుబల్లి ఎంపీపీ అలేఖ్య, కల్లూరు జడ్పిటిసి బోడెంపూడి అజయ్ కుమార్,తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,జడ్పిటిసి దిరిశాల ప్రమీల,బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి కార్యదర్శి వెంకట్ లాల్,అన్ని గ్రామాల ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

సిద్దాపూర్ గ్రామ లైన్ మెన్ బాల చారి మృతి

11/కె.వి వద్ద మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్

కరెంట్ షాక్ తో లైన్ మెన్ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని సిద్ధాపూర్ లో చోటుచేసుకుంది. సిద్ధాపూర్ పరిధిలోని భైర్ ఖాన్ పల్లి వెళ్లే మార్గంలో ఉన్న ఒక తోటలో ఆ ఏరియా లైన్ మెన్ గా పనిచేస్తున్న కొడిచర్ల వాసి బాలు చారి (35) ట్రాన్స్ ఫారమ్ కు మరమ్మతులు చేస్తున్నడు. ఒక్క సారిగా అదే సమయంలో కరెంట్ సరఫరా కావడంతో షాక్ తగిలింది. బాలుని వెంటనే తోటి సిబ్బంది మనసాన్ పల్లి చౌరస్తలో ఉన్న ఒక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి మరింత విషమంగా ఉండటంతో అక్కడి నుండి మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాలు చారీ అంటే రైతులకు ఒక ధైర్యం

సిద్ధపూర్ ఎస్ బి పల్లి రైతులకు ఎంతో సుపరిచితమైన వ్యక్తి బాలు. ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా నేనున్నానంటూ నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తి ఈ లైన్మెన్ బాలు. ఇంత మంచి వ్యక్తి చిన్న వయసులో మృతి చెందడంతో రైతులు, గ్రామస్తులు చాలా బాధ వ్యక్తం చేస్తున్నారు.

ప్రియాంక మోహన్ ఆరెంజ్ చీర డిలైట్

చేతిలో సూటుకేసుతో ముంబై అంతా తిరిగిన హీరోయిన్!

నేడు బాలీవుడ్ లో దీపికా పదుకొణే స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అగ్ర హీరోయిన్లలో ఆమె ఒకరు. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు. లేడీ ఓరియేంటెడ్ చిత్రాల తోనూ సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది. ఐశ్వర్యారాయ్ తర్వాత అంతటి పేరు ప్రఖ్యాతలు దక్కించుకున్న భామగా పాపులర్ అవుతుంది. ఆ క్రేజ్ తోనే రణవీర్ సింగ్ ని ప్రేమించి వివాహం చేసుకుంది. ఇదంతా ఇప్పుడు. మరి ఒకప్పుడు దీపికా పదుకోణే ఎంటి? అంటే చాలా ఇంట్రెస్టింగ్ విషయాలే ఉన్నాయి. పరిశ్రమలో ఎలాంటి బ్యాకప్ లేకుండా ఎదిగిన నటి.

క్యాలెండర్ గాళ్ల్ గా పాపులర్ అయి సినిమాలకు ప్రమోట్ అయిన నటి. ఎదిగే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కుంది. తాజాగా పద్మావతి ఆ నాటి సన్నివేశాల్ని గుర్తు చేసుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే.. 'కెరీర్ ఆరంభంలో చేతిలో లగేజీ పట్టుకుని ముంబై అంతా తిరిగేదాన్ని. టీనేజర్ గా ఉన్నప్పుడే ముంబై కి వచ్చాను. అప్పటికి సిటీ కూడా పెద్దగా తెలియదు. ఎవరూ స్నేహితులు లేరు. అవకాశాల కోసం చాలా కష్టాలు పడ్డాను. ఉదయం వెళ్తే అర్ధరాత్రి వరకూ తిరుగుతూనే ఉండేదాన్ని. చేతిలో సూట్ కేసు..నాతో ఓ క్యాబ్ ఉండేది. క్యాబ్ లోనే నిద్రపోయేదాన్ని. మరోవైపు ఇంట్లో వాళ్ల టెన్షన్ .

నేను క్షేమంగా ఉన్నానా? లేదా? అని అమ్మనాన్నలు బెంగపెట్టుకునేవారు' అని ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. ఓవర్ నైట్ లో స్టార్ డమ్ ఎవరికీ సొంతం కాదు. అందులోనూ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారికి ఎన్నో ఎళ్లు పడుతుంది. ఈ ప్రోసస్ లో రకరకాల కష్టనష్టాలు..సవాళ్లు..అవమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాటన్నింటి దీపిక అధిగమించింది. అందుకే నేడు అంత గొప్ప స్థానంలో ఉంది. ప్రస్తుతం అమ్మడు బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో తెలిసిందే. వృత్తి..వ్యక్తిగత జీవితాన్ని ఎంతో సంతోషంగా ముందుకు తీసుకెళ్తుంది.

కృతి సనన్ అద్భుతమైన చీర లుక్‌తో మెస్మరైజ్ చేసింది

తారక్ జోడి ఎవరంటే?

జూనియర్ ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ ఇండస్ట్రీలోకి వార్ 2 సినిమా ద్వారా అడుగు పెట్టబోతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ సినిమాకు సీక్వెల్ గా రాబోతున్న ఈ ప్రాజెక్టుపై అంచనాలు అయితే మామూలుగా లేవు. బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే మొదలయ్యింది.

ఎన్టీఆర్ హృతిక్ రోషన్ ఇద్దరు షూటింగ్లో అయితే పాల్గొన లేదు. కానీ దర్శకుడు మాత్రం కొన్ని కీలకమైన సన్నివేశాలను షూట్ చేస్తున్నాడు. ఇక ఎన్టీఆర్ మాత్రం డిసెంబర్ నెలలో షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉండటట్లుగా తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయిలో నటీనటులు కూడా దర్శకుడు ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఎన్టీఆర్ నెగటివ్ షెడ్ లో పవర్ఫుల్ విలన్ గా కనిపిస్తాడు అని కూడా గాసిప్స్ వస్తున్నాయి. అతనికి జోడిగా బాలీవుడ్ హీరోయిన్ నటించబోతున్నట్లుగా తెలుస్తుంది. ఆమె మరెవరో కాదు ప్రస్తుతం రాంచరణ్ తో గేమ్ ఛేంజర్ లో నటిస్తున్న కీయరా అద్వానీ అని తెలుస్తుంది. ఈ బ్యూటీ ఇదివరకే తెలుగులో మహేష్ బాబుతో భరత్ అనే నేను, రామ్ చరణ్ తో వినయ విధేయ రామ.. సినిమాలలో నటించింది. ఇక ఇప్పుడు రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్లో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ చేస్తోంది. వీటితోపాటు మరో తెలుగు సినిమాకు కూడా త్వరలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతోంది. ఇక జూనియర్ ఎన్టీఆర్ కు జోడిగా వార్ 2 సినిమాలో కూడా కనిపించబోతున్నట్లు సమాచారం. ఇకపై కీయరాతో పాటు ఎన్టీఆర్ కూడా డిసెంబర్లో రెగ్యులర్ షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉందట.